# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 1 | పేజీలు: 5 | వెల: రూ.4/- | బుధవారం 20 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

## నేరం చేస్తే ప్రధానికైనా ఉద్వాసనే!

శ్రీనగర్, ఆగస్టు 19 (నమస్తే ఉదయం)

తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్ర పాలిత ప్రాంత ముఖ్యమంత్రినిబీ రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు కొత్త బిల్లు అనుమతిస్తుందని వెల్లడించాయి. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెలరోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు. తీవ్ర అభియోగాలు ఎదుర్కొంటున్న మంత్రుల్ని తొలగించడానికి రాజ్యాంగంలో ఇంతవరకు నిబంధనలు లేవని బిల్లు ముసాయిదా పేర్కొంటోంది.



ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

## తెలుగు తేజం!

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ రెడ్డి

ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా

ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీ

ఏకగ్రీవం చేయాలన్న అధికార పక్షం ఆశలకు గండి

హైదరాబాద్,ఆగస్టు 19 (నమస్తే ఉదయం)

ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో విపక్షాల ఇండియా కూటమి తమ అభ్యర్థిని ఖరారు చేసింది. ఎవరూ ఊహించని విధంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణకు చెందిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పేరును

..మిగతా 2లో

తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా

# గెలిపించుకుందాం



పార్టీలకతతీంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దాం

రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నిక ఎంతో ముఖ్యం

తెలుగు రాష్ట్రాల పార్టీల నేతలకు సీఎం రేవంత్ వినతి

హైదరాబాద్,ఆగస్టు 19 (నమస్తే ఉదయం)

పార్టీలకు అతీతంగా తెలుగవాడైన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయలేదని, ఇండియా కూటమి అభ్యర్తిగా మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. పివిని నంద్యాల నుంచి ఎన్నుకునే సమయంలో ఆనాడు ఎన్టీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు పిలుపునిచ్చారని, ఆయన స్ఫూర్తితో మనమంతా తెలుగువాడైన సుదర్శన్ రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత

..మిగతా 2లో



జూరాల ప్రాజెక్టుకు

## పోటెత్తిన వరద

38 గేట్లు ఎత్తివేత

ఎగువ నుంచి 2.45 లక్షల వరద నీరు రాక

శ్రీశైలానికి పరుగులు తీస్తున్న కృష్ణమ్మ

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19 (నమస్తే ఉదయం)

కృష్ణా బేసిన్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం పోటెత్తుతున్నది. దీంతో కర్ణాటక జలాశయాల నుంచి జూరాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జూరాల వద్ద కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. మంగళవారం సాయంత్రం కర్ణాటక జలాశయాల నుంచి జూరాలకు 2,45,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా జూరాల 38 గేట్ల తెరచి దిగువకు 2,47,380 క్యూసెక్కులు వరద నీటిని దిగువకు విడుదల చేశారు. జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6.987 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. విద్యుత్ ఉత్పత్తికి 24,383 క్యూసెక్కులు వినియోగిస్తున్నారు. కాగా మరో వారం రోజుల పాటు వరద ప్రవాహం ఇలాగే కొనసాగే అవకాశాలు ఉన్నట్లు జూరాల అధికారులు తెలిపారు.

# మార్వాడీల నోట్లు కావాలా.. ప్రజల ఓట్లు కావాలా

స్థానికుల వ్యాపారాల రక్షణకు చట్టం తేవాలి

తెలంగాణేతరులు ఇక్కడ భూమి కొనడానికి వీల్లేదు

'మార్వాడీ సమస్య - పరిష్కారాలు' సదస్సులో వక్తల డిమాండ్

గుజరాత్, రాజస్థాన్ వ్యాపారుల దుకాణాల్లో కొనుగోళ్లు చేయవద్దని తీర్మానం



హైదరాబాద్ ,ఆగస్టు19(నమస్తే ఉదయం) మార్వాడీ కమ్యూనిటీ ప్రతినిధులు తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని కించపరిచేలా మాట్లాడటం తగదని ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్ అన్నాలు. వాళ్ల పెద్ద పెట్టుబడుల ధాటికి తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా చిరు వ్యాపారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో 'మా వ్యాపారాలు మాకే' అన్న నినాదం రాలేదని, ఆలస్యంగానైనా దీని మీద చర్చ మొదలవడం అవసరమని చెప్పారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'మార్వాడీ సమస్య – పరిష్కారాలు' అంశంపై జరిగిన సదస్సులో హరగోపాల్ మాట్లాడారు. తెలంగాణలోని స్థానిక చిరు వ్యాపారులు, చేతివృత్తుల వారికి భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మార్వాడీలు తెలంగాణ పల్లెల్లోకి చొరబడి తమ ఉపాధిని ధ్వంసం చేస్తున్నారని ఆర్యవైశ్య, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు సదస్సులో ఆందోళన వ్యక్తం చేశారు. మార్వాడీల నోట్లు కావాలా? తెలంగాణ ప్రజల ఓట్లు కావాలా? రాజకీయ నాయకులు తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. మార్వాడీల వల్ల తెలంగాణ జీడీపీ పెరిగిందని బండి సంజయ్ అంటున్నారని, జీఎస్టీ ఎగవేసే వాళ్లతో జీడీపీ ఎలా పెరిగిందో చెప్పాలని ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధి సముద్రాల శ్రీకాంత్ ప్రశ్నించారు. తెలంగాణ పండగల స్ఫూర్తిని మార్వాడీలు దెబ్బతీస్తున్నారని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి అధ్యక్షుడు ప్రేమ్ గాంధీ మండిపడ్డారు. ఆహార

..మిగతా 2లో



విద్యుత్ స్తంభాలపై...

## కేబుల్ వైర్లను వెంటనే తొలగించండి

అధికారులకు

డిప్యూటి సీఎం భట్టి ఆదేశం

హైదరాబాద్ ఆగస్టు 19 (నమస్తే ఉదయం)

విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో

..మిగతా 2లో

కాళేశ్వరం కమిషన్‌పై

## హైకోర్టుకు కేసీఆర్



నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లు

త్వరలో అసెంబ్లీలో చర్చకు రానున్న సమయంలో పిటిషన్లు

హైకోర్టుకు ఎక్కడంతో మరోమారు కాళేశ్వరంపై సర్వత్రా చర్చ

హైదరాబాద్ ఆగస్టు19 (నమస్తే ఉదయం)

కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్

..మిగతా 2లో



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా స్వయంగా కెమెరా తీసుకుని ఫోటో దింపుతున్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బెట్టింగ్ యాప్‌లపై

## కేంద్రం కొరడా

ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం

నేడు పార్లమెంట్ ముందుకు వచ్చే అవకాశం

2

# రాజకీయ రిజర్వేషన్లు అవసరం లేదు

### తెలంగాణ అభివృద్ధికి 12 లక్షల కోట్లు అందజేసిన కేంద్రం

### కాంగ్రెస్ బీఆర్ఎస్‌లకు బీజేపీ ప్రత్యామ్నాయం

### వికారాబాద్‌లో బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు

వికారాబాద్ ఆగస్టు 19(నమస్తే ఉదయం)

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం

వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటిసారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు.జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను బీజేపీ శ్రేణులు గజమాలతో సన్మానించారు. కార్యకర్తల సమావేశంలో



పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని, రాజకీయాల్లో అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని, నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని అన్నారు. బీసీలకు ఇప్పటికే బీసీ-బీ, బీసీ-ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని, రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడిరచారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం యూరియా ఇవ్వడం లేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని.. రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు.

# ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు తేజం!

మొదటి పేజీ తరువాయి...

ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. 2007 నుంచి 2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని మోదీ ప్రభుత్వంలోని పలువురు కేంద్ర మంత్రులు పిలుపునివ్వగా, ఇండియా కూటమి నీళ్లు చల్లింది. ఆ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకువచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాదికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇండియా కూటమి సైతం ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన వ్యక్తినే ఎంపిక చేయాలని భావించింది. అందులోభాగంగా తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకు వచ్చింది.

# తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా గెలిపించుకుందాం

మొదటి పేజీ తరువాయి...

కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతిగా గెలిపించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం తెలంగాణ ప్రజలకు గర్వ కారణమని అన్నారు. కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఒవైసీ ఒకే మాటపై నిలబడి పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని.. ఓట్ల చోరీతో దేశాన్ని పరిపాలించాలని చూస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. రాజ్యాంగాన్ని రక్షించడం అందరి బాధ్యత అని.. రాజ్యాంగ సంస్థలను రక్షించుకోవడం ఇప్పుడు అవసరమని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చేస్తున్నవారిని ఓడిరచాలని.. రైతు కుటుంబంలో జన్మించిన సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించడమే కాకుండా.. రాజ్యాంగ నిపుణుడిగా సుదర్శన్ రెడ్డికి పేరు ఉందని అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినందుకు ఇండియా కూటమికి తెలంగాణ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు సీఎం రేవంత్. తెలుగు రాష్ట్రాల ఎంపీలంతా ఒకతాటిపైకి వచ్చి సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ స్తంభాలపై... కేబుల్ వైర్లను వెంటనేతొలగించండి

మొదటి పేజీ తరువాయి...

నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో మంగళవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్ష నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వెంటనే తొలగించాలన్నారు. కేబుల్ వైర్లు తొలగింపునకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులతో సమీక్షించిన భట్టి వరుస ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారకంగా ఉన్న కేబుల్ వైర్లను కట్ చేయాలన్నారు.

# బెట్టింగ్ యాప్‌లపై కేంద్రం కొరడా

న్యూఢిల్లీ ఆగస్టు 19(నమస్తే ఉదయం)

ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోదీ అధ్యక్షతన మంగళవారం డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు



మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడిరచారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు- కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు- కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతో పాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు- లైట్ తీసుకుంటున్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయిన ప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇకపోతే రాజస్థాన్‌లోని కోటా-బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజస్థాన్‌లోని కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణాం చేపట్టానున్నారు. కోట-బుండి గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. భారీగా పెరిగిన వాహనాల రద్దీని క్రమబద్దీక రించడానికి ఒడిశాలో కటక్-భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుండి ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సరుకు రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని, అలాగే ఈ ప్రాంతంలో సామాజిక ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు.



# ఢిల్లీలో ప్రధాని మోదీతో చైనా విదేశాంగ మంత్రి భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (నమస్తే ఉదయం)

భారత్, చైనా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల సడలింపు దిశగా కీలక ముందడుగు పడింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మంగళవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించుకోవడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన వాంగ్ యీ, తన పర్యటనలో భాగంగా ఈ ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్-చైనా సరిహద్దు సమస్యపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చల్లో సరిహద్దు వాణిజ్యం, నదీ జలాల సమాచార మార్పిడి, కనెక్టివిటీ, వాణిజ్య సంబంధాలు, యాత్రికులకు సౌకర్యాలు వంటి పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. అంతకుముందు వాంగ్ యీ, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కూడా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో రేర్ ఎర్త్స్, ఎరువులు, టన్నెల్-బోరింగ్ యంత్రాలకు సంబంధించి భారత్ వ్యక్తం చేసిన మూడు ప్రధాన ఆందోళనలపై సానుకూలంగా స్పందిస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని వాంగ్ యీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ, "రెండు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు వివాదాలుగా మారకూడదు, అలాగే పోటీతత్వం సంఘర్షణకు దారితీయకూడదు," అని స్పష్టం చేశారు. ఈ పర్యటన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సమావేశం జరగనున్న నేపథ్యంలో వాంగ్ యీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ కూడా హాజరయ్యే అవకాశం ఉంది.

# మార్వాడీల నోట్లు కావాలా.. ప్రజల ఓట్లు కావాలా

మొదటి పేజీ తరువాయి...

ఉత్పత్తులు, సరుకుల కల్తీ దందాలో 97 శాతం మార్వాడీలే ఉన్నారని ఆరోపించారు. ఆభరణాల తయారీలో మార్వాడీలు మోసపూరితంగా వ్యవహరిస్తారని తెలంగాణ విశ్వకర్మ ప్రతినిధి పరిపూర్ణాచారి ఆరోపించారు. ఐదు లక్షల కన్నా తక్కువ జనాభా ఉన్న పట్టణాల్లో తెలంగాణేతర వ్యక్తుల వ్యాపారాలను అనుమతించకుండా ప్రభుత్వం నిబంధనలు తీసుకురావాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి డిమాండ్ చేశారు.మార్వాడీలు ఇచ్చే చందాల కోసమే రాజకీయ పార్టీల నేతలు వాళ్ల దారుణాలపై పల్లెత్తు మాట అనడం లేదని ప్రముఖ కవి నందిని సిధారెడ్డి విమర్శించారు. కాగా, తెలంగాణలో స్థానికుల వ్యాపారాల రక్షణ కోసం, తెలంగాణేతరులు ఇక్కడ భూములు కొనకుండా ప్రభుత్వం చట్టాలు తేవాలని సదస్సులో తీర్మానించారు. రాష్ట్రంలో నెలకొల్పే ప్రతి సంస్థలో స్థానికులకే 80శాతం ఉద్యోగాలు ఇచ్చేలా నిబంధన తీసుకురావాలని డిమాండ్ చేశారు. గుజరాత్, రాజస్థాన్ వ్యాపారుల వద్ద కొనుగోళ్లు చేయవద్దని పిలుపునిచ్చారు.

# కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టుకు కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...

అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టుకు వెళ్లారు. ఈ మేరకు ఇద్దరు హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ వేసిందని కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ రకంగా ఉందని ఆరోపించారు. వీరి పిటిషన్లు 2025, ఆగస్ట్ 20న విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్లు- తెలిసింది. కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లపై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందని ఉత్కంఠ నెలకొంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బారాజ్‌ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు- చేసిన సంగతి తెలిసిందే. 2024, మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ దాదాపు 15 నెలల పాటు విచారణ జరిపింది. వీటికి సంబంధించిన డీపీఆర్, డిజైన్లను పరిశీలించిన కమిషన్ విజిలెన్స్ రిపోర్ట్ ఆధారంగా ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులను విచారించింది. విచారణలో భాగంగా అప్పటి సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావును కూడా కమిషన్ విచారించింది. అధికారులు, క్రాంటాక్టర్లు, రాజకీయ నాయకులు ఇలా మొత్తం 115 మందిని విచారించి వారి స్టేట్మెంట్లు రికార్డ్ చేసింది కమిషన్. వారి వాంగ్మూలాలను విశ్లేషించి తుది రిపోర్టును తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించింది. కాళేశ్వరం ఫైనల్ రిపోర్ట్ ప్రభుత్వానికి చేరడంతో అందులో ఏముందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీ ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వానికి కోరగా.. అందుకు సర్కార్ నో చెప్పింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టును నేరుగా అసెంబ్లీలోనే టేబుల్ చేసి చర్చ జరుపుతామని స్పష్టం చేసింది. ఈ తరుణంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలని కోరుతూ కేసీఆర్, హరీష్ రావు కోర్టు మెట్లు ఎక్కడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# ఢిల్లీలో ప్రధాని మోదీతో చైనా విదేశాంగ మంత్రి భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (నమస్తే ఉదయం)

భారత్, చైనా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల సడలింపు దిశగా కీలక ముందడుగు పడింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మంగళవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించుకోవడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన వాంగ్ యీ, తన పర్యటనలో భాగంగా ఈ ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్-చైనా సరిహద్దు సమస్యపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చల్లో సరిహద్దు వాణిజ్యం, నదీ జలాల సమాచార మార్పిడి, కనెక్టివిటీ, వాణిజ్య సంబంధాలు, యాత్రికులకు సౌకర్యాలు వంటి పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. అంతకుముందు వాంగ్ యీ, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కూడా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో రేర్ ఎర్త్స్, ఎరువులు, టన్నెల్-బోరింగ్ యంత్రాలకు సంబంధించి భారత్ వ్యక్తం చేసిన మూడు ప్రధాన ఆందోళనలపై సానుకూలంగా స్పందిస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని వాంగ్ యీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ, "రెండు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు వివాదాలుగా మారకూడదు, అలాగే పోటీతత్వం సంఘర్షణకు దారితీయకూడదు," అని స్పష్టం చేశారు. ఈ పర్యటన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సమావేశం జరగనున్న నేపథ్యంలో వాంగ్ యీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ కూడా హాజరయ్యే అవకాశం ఉంది.

# ర్యాగింగ్‌కూ దూరంగా ఉందాం..

**బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకుందాం : డాక్టర్ ఎం గోవర్ధన్**

బుద్వేల్, ఆగస్టు 19 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో చదువుకున్న అనేక మంది నేడు ఉన్నత పదవుల్లో ఉన్నారని, ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులు సైతం బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.గోవర్ధన్ అన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా ఉండాలన్నారు. యాంటీ ర్యాగింగ్ వారోత్సవాలలో భాగంగా రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు పోస్టర్ మేకింగ్, స్లోగన్ రైటింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్ఐ లు కిషోర్, రాజ్ కుమార్ , భాను ప్రకాశ్ లు ర్యాగింగ్ కు పాల్పడితే తీసుకునే చర్యల గురించి వివరించారు. విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం



ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం గోవర్ధన్, పోలీసులు



పోస్టర్ మేకింగ్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ లను అందచేస్తున్న డాక్టర్ ఎం గోవర్ధన్

రాజేం ద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.గోవర్ధన్ మాట్లాడుతూ 61 సు వత్సరాల సుధీర్ఘ చరిత్ర కలిగిన రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు ఐఏఎస్ లు గా ఐపీఎస్ లుగా, వివిధ హెూదాలలో ఉన్నతాధికారులుగా ఉన్నారన్నారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో చదువుకుని విశ్వవిద్యాలయానికే ఉన్నతాధికారులుగా కూడా ఎదిగారన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ అన్న పదానికి దూరంగా ఉండి స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలన్నారు. చదువుకునే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులకు ఎలాంటి సందేహాలు ఉన్నా, అడ్వయిజరీ కమిటీ సభ్యులు, అధ్యాపకులు అందుబాటులో ఉంటారన్నారు. తనను కూడా నేరుగా కలసి సమస్యలు చెప్పుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల కు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పీ హెచ్ డీ పట్టా అందుకుంటున్న డాక్టర్ కంపె శిల్ప

## డాక్టర్ కంపె శిల్పకు కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్‌లో డాక్టరేట్

రాజేంద్రనగర్, అగస్టు 19(నమస్తే ఉదయం) : హైదరాబాద్ దూద్ బౌలీ వాస్తవ్యులు ప్రస్తుతం రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ బృందావన్ కాలనీ లో నివాసముంటున్న కె. రమాదేవి, నాగేశ్వర్ రావు ల కుమార్తె డాక్టర్ కె శిల్ప ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఇంజనీరింగ్ లో పీహెచ్ డీ పూర్తి చేశారు. ఆమెకు ఉస్మానియా విశ్వవిద్యాలయం లో మంగళవారం జరిగిన స్నాతకోత్సవంలో విశ్వవిద్యాలయం చాన్సలర్, గవర్నర్ అయిన జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా డిగ్రీ పట్టా ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్, ఉస్మానియ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ లు పాల్గొన్నారు. హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ ఉపయోగించి ఈసీజీ డేటా నుంచి ఆటోమేటిక్ ఆరిథ్మియా ప్రిడిక్షన్ అనే అంశంపై డాక్టర్ శిల్ప కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగంలో పీహె డీ డిగ్రీ పూర్తి చేశారు. డాక్టర్ టి. అదిలక్ష్మీ మార్గదర్శనంలో ఆమె తన పరిశోధనను కొనసాగించారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేసు న్న డాక్టర్ కంపె శిల్ప ను కుటుంబ సభ్యులు, బంధువులు, దూద్బౌలి, బృందావన్ కాలనీ వాసులు, సహచర ఉద్యోగులు అభినందించారు.

## నేడు బుద్వేల్ ఈదమ్మ, పోచమ్మ దేవాలయాల పునర్నిర్మాణ పూజలు

బుద్వేల్, ఆగస్టు 19 (నమస్తే ఉదయం) : బుద్వేల్ ఈదమ్మ, పోచమ్మ దేవాలయాల పునర్నిర్మాణ పూజలు ఈ నెల 20న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు బుద్వేల్ బస్తీ నాయకులు, బీజేపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు కోరని సదానంద్ తెలిపారు. దేవాలయ నిర్మాణ పూజలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు.

## వినాయక నిమజ్జనోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి : ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, అగస్టు 19 (నమస్తే ఉదయం) : వినాయక నవరాత్రులు, నిమజ్జన ఊరేగింపు ఏర్పాట్లు, నిమజ్జనం జరిగే చెరువుల వద్ద సౌకర్యాల కల్పన కు అన్ని విభాగాల అధికారులు కలసి కట్టుగా పనిచేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. వినాయక నిమజ్జనాలు నిర్వహించే రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ పత్తికుంట ను మంగళవారం ఆయన గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి. సురేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో లతో కలసి పరిశీలించారు. పత్తికుంట మంచినీరు కొలను అయినందున రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేలాదిగా వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తీసుకువస్తుంటారని, భక్తులకు సౌకర్యంగా ఉండేటట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. పత్తికుంట వద్ద లైటింగ్ వ్యవస్థ, జనరేటర్, క్రేన్ల సౌకర్యం, వాహనాలు నిలపడానికి స్థలం, పరిసరాల పరిశుభ్రత, మంచినీటి సౌకర్యం లాంటి పనులను చేపటి భక్తులకు ఇబ్బందులు కలుగకుండ చూడాలన్నారు. గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, వినాయక నిమజ్జనం జరిగే ఊరేగింపులో ఎలాంటి



అధికారులతో కలిసి పత్తి కుంట ను సందర్శించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

సమస్యలు లేకుండ చూసుకోవాలన్నారు. అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులకు సూచించారు. నిమజ్జన ఊరేగింపు జరిగే దారులలో కరెంటు వైర్లు క్రిందకు ఉన్నట్లయితే విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పైకి ఏర్పాటు చేయిం చాలన్నారు. కార్యక్రమంలో ఈఈ నరేందర్ గౌడ్, రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో, వివిధ పార్టీల నాయకులు పలుగుచెరువు మహేశ్, బొక్క ప్రభాకర్ రెడ్డి, వై. శ్రీధర్, ఎన్. ధనుంజయ్, అనుమూల జాన్ పాల్ , రగడం పల్లి శ్రావణ్, ఎన్.మల్లారెడ్డి, జి.బాబురావు, బొక్క బాలెరెడ్డి, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన యూజీ కోర్సుల మొదటి విడత కౌన్సిలింగ్ ప్రారంభం



పిడి శెట్టి వర్ణిత కు వెటర్నరీ కళాశాలలో ప్రవేశం కల్పిస్తూ ఉత్తర్వుల కాఫీ ని అందచేస్తున్న ఉన్నతాధికారులు డాక్టర్ జీ ఈ సీ హెచ్ విద్యాసాగర్, తదితరులు

బుద్వేల్, ఆగస్టు 19 (నమస్తే ఉదయం) : 2025-26 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పీవీ నర్సింహరావు వెటర్నరీ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని వివిధ యూజీ కోర్సులలో ప్రవేశాలకు మొదటి విడత కౌన్సిలింగ్ మంగళవారం ప్రారంభమైంది. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరుగుతున్న ఈ కౌన్సిలింగ్ ను వ్యవసాయ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. తెలంగాణ ఎపిసెట్-2025లో 221 ర్యాంకు సాధించిన పిడిశెట్టి వర్ణిత కు రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాలలో బీవీఎస్సీ లో ప్రవేశం కల్పిస్తు వెటర్నరీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర తో కలసి ఆయన దృ వపత్రాన్ని అందజేశారు 262వ ర్యాంకు పొందిన రిగ్వేద్ రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ప్రవేశం పొందాడు. 273వ ర్యాంకర్ సత్యనారాయణరెడ్డి, 276 ర్యాంకర్ మధుమిత, 316వ ర్యాంకర్ ఆర్ మధుమిత, 362వ ర్యాంకు పొందిన ఎస్ హరిచందనలు వరుసగా రాజేంద్రనగర్ వెటర్నరీ. కళాశాల, మవసాయ కళాశాలలో ప్రవేశం పొందారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ, ఈ మూడు విశ్వవిద్యాలయాలలోని కోర్సుల్లో చివరి సీటు నిండే వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ అనుబంధ కోర్సులలో ఎంత కష్టపడి చదివితే అంత ఫలితం ఉంటుందన్నారు. గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలలోనే చేరి మీ డిగ్రీలకు విలువను జోడించుకోవాలని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంకు మాత్రమే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) గుర్తింపు ఉందన్నారు. వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన విశ్వవిద్యాలయాల ఉన్నతాధికారులు డాక్టర్ కె. బి ఈశ్వరీ, డాక్టర్ కె ఝాన్సీరాణి, డాక్టర్ రమణారావు, డాక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ శరత్ చంద్ర, డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ జయలక్ష్మీతో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ నెల 23 వరకు మొదటి విడత కౌన్సిలింగ్ జరుగుతుందన్నారు.



లక్ష్మిగూడ హౌసింగ్ బోర్డు కాలనీ లో పర్యటిస్తున్న మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## కాలనీలలో కార్పొరేటర్ తోకల పర్యటన

బుద్వేల్, ఆగస్టు 19 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీ, మల్లన్న దేవాలయ పరిసర ప్రాంతాలలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలసి పర్యటించారు. లక్ష్మీగూడ బస్తీలో నూతన భూ గర్భ డ్రైనేజీ వ్యవస్థ పనులు, నూతన సీసీ రోడ్డు కోసం ప్రతిపాధనలు సిద్ధం చేయాలని జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. వర్షాల కారణంగా బస్తీలలో దెబ్బతిన్న రోడ్లకు ప్యాచ్ వర్క్ లు చేపించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షాలు తగ్గగానే ప్యాచ్ వర్క్ పనులు చేపించాలన్నారు. వర్షాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, వినయ్, సీనియర్ నాయకులు ఆడికె మారయ్య, అడికె జనార్ధన్, సాయిరెడ్డి, అడికె పద్మనాభం, రఘునాథ్, మన్మోహన్ రెడ్డి , జె.ప్రవీణ్ కుమార్, సురేశ్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన అధికారులు

**కేబుల్ కారణంగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో యాజమాన్యం అధికారులకు ఆదేశాలు**

**సిఎండి ముషారఫ్ ఆదేశాల మేరకు ప్రతి సెక్షన్లో కేబుల్ తొలగించిన అధికారులు అధికారులు**

రాజేంద్రనగర్ ఆగస్టు 19(నమస్తే ఉదయం) రామంతాపూర్ లో జరిగిన విద్యుత్ ప్రమాదం కారణంగా టిజిఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ కేబుల్ తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. రాజేంద్రనగర్ విద్యుత్తు డివిజన్ పరిధిలోని కాటేదాన్, గగన్ పహాడ్, రాజేంద్రనగర్, శాస్త్రి పురం , మైలార్దేవ్ పల్లి, శివరాంపల్లి, ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలకు ఏర్పాటుచేసిన కేబుల్ లను అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బందితో కలిసి తొలగించారు. గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్, శాస్త్రి పురంసెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్ సుధాకర్ రాజు, కాటేదాన్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్, మైలార్దేవ్ పల్లి అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, లైన్స్పెక్టర్ డేవిడ్, లైన్మెన్లు కాశిరెడ్డి, సిబ్బంది కేబుల్ లను తొలగించారు. కేబుల్ వైర్లు తొలగిస్తున్న సమయంలో స్థానిక ప్రజాప్రతినిధులు నిలిపివేయాలని ఒత్తిడి తెచ్చినప్పటికీ తమ యాజమాన్యం ఆదేశాలతో తొలగిస్తున్నామని ఈ పనులు నిలుపలేమని అధికారులు కేబుల్ ఆపరేటర్ల కు సూచించారు.



## డాక్టరేట్ స్వీకరించిన అర్చన

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19(నమస్తే ఉదయం) జిల్లాలోని ధరూర్ మండలం జాంపల్లి గ్రామానికి చెందిన అర్చన మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో ఇస్రో ఛైర్మన్ డా. వి. నారాయణన్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్. కుమార్ మోలుగారం చేతుల మీదుగా సంస్కృతం(%ూఖఅంఎతీఊ%) డిపార్ట్మెంట్ లో పీహెచ్‌డీ అందుకున్నారు. ఈ సందర్భంగా అర్చనను కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఆమెను అభినందించారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ విద్యుత్ ఉద్యోగుల 1104 యూనియన్ అధ్యక్షుడుగా జి.వి బాబురావు

రాజేంద్రనగర్, ఆగస్టు 19(నమస్తే ఉదయం): తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ 1104 యూనియన్ రాజేంద్రనగర్ సర్కిల్ నూతన అధ్యక్షుడుగా జి.వి బాబురావు నియమితులైనారు. మం గళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పీడీపీ చౌరస్తా లోని రాయల్ హయత్ ఫంక్షన్ హల్ లో జరిగిన విద్యుద్ ఉద్యోగుల 1104 యూనియన్ 3వ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా, రాష్ట్ర అధ్యక్షుడు వేమునూరి వెంకటేశ్వర్లు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రాజేందర్, రాష్ట్ర ముఖ్య సలహదారులు జనార్ధన్ రెడ్డి , డిస్కమ్ అధ్యక్షులు వేణు, భాస్కర్ రెడ్డి లు పాల్గొన్నారు. రీజినల్ కార్యదర్శులుగా ఎం. లక్ష్మీనారాయణ గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడుగా ఇ.శ్రీనివాస్, రీజినల్ అడిషనల్ కార్యదర్శిగా బాసు నాయక్ లు ఏకగ్రీవంగా నియమితులైనారు. ఈ కార్యక్రమంలో కం దుకూర్, రాజేంద్రనగర్, షాద్ నగర్, ఎంఆర్డీ సర్కిల్ యూనిట్ నాయకులు పాల్గొన్నారు.



తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం 1104 యూనియన్ 3వ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు



జి వి బాబు రావు



ఎం లక్ష్మీనారాయణ గౌడ్



ఇ. శ్రీనివాస్



పి బాసు

# నడిగడ్డలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**యూరియా కొరతను తీర్చాలి**

**వరద నీటితో రిజర్వాయర్లు నింపాలి**

**లికలెక్టర్ తో సమావేశమైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



గద్వాల ప్రతినిధి , ఆగస్టు 19(నమస్తే ఉదయం)నడిగడ్డలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సంతోష్ తో సమావేశమై రైతుల సమస్యలను వివరించారు. జిల్లాలో పంటల సాగుకు 15,000 మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించిందన్నారు. ఇప్పటి వరకు వివిధ సంస్థల ద్వారా రైతులు 14,500 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి వినియోగించుకున్నారన్నారు.కాని ఇంకా 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంటల పూర్తికి అవసరమవుతుందన్నారు.. జిల్లాకు రావలసిన యూరియా వాటా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారముందన్నారు. రైతులు ప్రతి రోజు వ్యవసాయ పనులు వదిలిపెట్టి యూరియా కొరకు పడిగాపులు కాస్తున్నారని,వెంటనే యూరియా రాకపోతే రైతులు నష్టపోయే ప్రమాదముందన్నారు.

**జూరాల ప్రాజెక్టు నిర్వహణపై దృష్టి పెట్టాలి**

జూరాల ప్రాజెక్టు వద్ద గేట్ల ఐరన్ రోప్ తెగిపోవటంతో మా పార్టీ నాయకులు పరిశీలించారన్నారు. ఇనుప రోప్ లు,రబ్బర్ సీళ్ళు ఇతర సాంకేతిక సామాగ్రి గేట్లకు మార్చాలన్న, వాటిని అమర్చాలన్నా స్టాప్క్ గేటును జలాశయం గేట్ల వెనుక భాగంలో అడ్డుగా పెట్టి ముందు భాగంలో గేట్ల మరమ్మతులు చేయాలని కోరగా అందుకు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలన చేసి ఇందుకు కావలసిన ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారన్నారు. అయితే అధికారులు వీటి మరమ్మతు కొరకు దాదాపు 4 కోట్ల రూపాయలు అవసరమని ప్రతిపాదనలు పంపించి రెండు నెలలు గడుస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రసుత్తం జూరాల వరద 2 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందన్నారు.వరద 5.6 లక్షల క్యూసెక్కులు దాటితే అన్ని గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదలవలసి ఉంటుందని.అట్టి సమయంలో గేట్లు మొరాయిస్తే నదీపరివాహక ప్రాంతంలో వరద జలాలు వెనక్కు మళ్ళి గ్రామాలు ముంపునకు గురై తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందన్నారు.వారం రోజుల క్రితం జరిగిన రాష్ట్రస్థాయి ప్రాజెక్టుల పరిస్థితిపై సమీక్ష సమావేశంలో జూరాల గేట్ల మరమ్మతు అంశం చర్చకు రాకపోవడం దారుణమన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గేట్ల మరమ్మతుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

**రిజర్వాయర్లను నింపాలి**

రాష్ట్రంలోని అన్ని నదులు పొంగి పొర్లుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నీళ్ళను ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నింపడంపై దృష్టి పెట్టడం లేదన్నారు. గద్వాల నియోజక వర్గంలోని సంగాల రిజర్వాయర్ 0.6 టి.యం.సి. సామర్థ్యం ఉన్న నేటికీ నింప లేదన్నారు. అదే విధంగా తాటికుంట రిజర్వాయర్ సామర్థ్యం 1.5 టి.యం.సిలు ఉంటే ఇంతవరకు కేవలం 0.5 టి.యం.సి. నీటిని మాత్రమే నిల్వ చేశారన్నారు.నెట్టెంపాడు ప్రాజెక్టు పథకంలోని 99,100 ప్యాకేజి పనులను పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

**ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలి**

జిల్లాలో 50వేల మంది ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులు కాగా కేవలం 7 వేల మందికి మాత్రమే ఎల్ వన్ గా ఎంపిక చేశారని, అందులో కేవలం 1000 ఇల్లు మాత్రమే నిర్మాణాలు పూర్తి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతునాయు, రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, నాయకులు పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, చక్రధర్ రావు,మోనేష్, పటేల్ జనార్దన్ రెడ్డి,గంజిపేట రాజు, వెంకటేష్ నాయుడు, వెంకటేశ్వర రెడ్డి, కురవ పల్లయ్య, డి.శేఖర్ నాయుడు ,రాయపురం వీరేష్,జాంపల్లి భరత్ సింహారెడ్డి, ఎండీ.మాజ్, రజిని బాబు, గొనుపాడు రాము, చాకలి శ్రీనివాసులు,నరసింహులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలి

**జిల్లా కార్యదర్శి సునీత**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19 ( నమస్తే ఉదయం) రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) జిల్లా కార్యదర్శి సునీత డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని దూది దవఖాన ముందు ధర్నా నిర్వహించి వైద్యాధికారిని డాక్టర్ మాధుర్య గారికి వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఉన్న అధికారులు ఆశ వర్కర్ల పారితోషకాలను ప్రతి నెల ముగింపు లోపు చెల్లించేవారని అన్నారు.కానీ జూలై నెల ఆశ వర్కర్ల పారితోషం ఇంకా చెల్లించకపోవడం వల్ల ఆశా వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే అతి తక్కువ వేతనాన్ని సైతం సక్రమంగా ఇవ్వకపోతే తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు. 2023 సెప్టెంబర్ లో ఆశ వర్కర్ల సమస్యలపై సమ్మె చేసిన సందర్భంగా నాటి అధికార యంత్రాంగం ఆశ వర్కర్లకు 18000 ఫిక్స్ వేతనం ఇస్తామని, 50 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని, మట్టి ఖర్చులకు 50,000 ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందిస్తామని, టార్గెట్ రద్దు చేసి ఆశ వర్కర్లపై అదనపు పని భారాలను తగ్గిస్తామని, అర్హులైన ఆశలకు ఏఎన్ఎం గా ప్రమోషన్లు కల్పిస్తామని తదితర అనేక హామీలు ఇచ్చారని అన్నారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు పరచకపోగా ఇచ్చే వేతనాన్ని సైతం సక్రమంగా ఇవ్వకుండా ఇబ్బందుల గురిచేస్తుందని విమర్శించారు. కావున తక్షణమే జూలై నెల వేతనాలు ఆశా ల ఖాతాలో జమ చేసి, ప్రతి నెల ముగింపు లోపు ఆశ వర్కర్లకు అందజేయాలని గతంలో ఇచ్చిన హామీలను అన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పద్మ సునీత లక్ష్మీబాయి నాగపురం ఇలా శ్రీదేవి జయలక్ష్మి సునీత రమాబాయి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జమ్ములమ్మ కల్యాణోత్సవం

**శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మ వారికి పట్టువస్త్రాలు**

**సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు**



శ్రీ జములమ్మ అమ్మవారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 19(నమస్తే ఉదయం): నడిగడ్డ ఇలవేల్పు శ్రీ జమదగ్ని సమేత శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మ వారి కళ్యాణోత్సవాలు మంగళవారం అంగరంగావైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి దంపతులు అమ్మవారికి సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవాలయంలో ఎమ్మెల్యే



కళ్యాణోత్సవంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత

దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా శ్రావణమాసం చివరి మంగళవారం పురస్కరించుకొని పచ్చటి పందిరిలో లోక జనని జమదగ్ని సమేత శ్రీ జమ్ములమ్మ అమ్మ వారి కళ్యాణోత్సవము కళ్యాణం కమనీయం మంగళ వాయిద్యాలతో నిర్వహించడం జరిగింది. కళ్యాణోత్సవ సందర్భంగా శ్రీజమ్ములమ్మ అమ్మ వారిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సరిత దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి జి. వేణుగోపాల,మాజీ ఎంపీపీలు విజయ్ , రాజారెడ్డి , మాజీ చైర్మన్ సతీష్, మాజీ కౌన్సిలర్ మురళి, శ్రీను ముదిరాజ్, ఆలయం కమిటీ డైరెక్టర్స్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మిచేడు సురేష్, డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, జమ్మిచేడు ఆనంద్,నాగరాజు,పాతపాలెం ఆనంద్ గౌడ్,డి.ఆర్.శ్రీధర్, టిఎన్ఆర్ జగదీష్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, వెంకటేష్,బిల్డర్ రామకృష్ణ, చేపల చిన్న,దడవాయి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ గిరిలో మహాలక్ష్మి అష్టలక్ష్మి పూజలు నిర్వహించిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షురాలు భీమా ప్రసన్న లక్ష్మి బంగారయ్య

**పాల్గొన్న వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా ప్రతినిధులు**



కొత్తకోట, ఆగస్టు 19(నమస్తే ఉదయం): కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన..వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన జిల్లా అధ్యక్షురాలు భీమా ప్రసన్న లక్ష్మి బంగారయ్య పవిత్ర శ్రావణమాసం సందర్భంగా స్వర్ణ గిరి ఆలయంలో మహాలక్ష్మి..అష్టలక్ష్మి కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షురాలు భీమా ప్రసన్న లక్ష్మి బంగారయ్య , వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహాసభకు చెందిన మహిళ ప్రతినిధులు ఇందిరా కిషోర్ , విజయలక్ష్మి,రాధిక చంద్రకాంత్ ,జయ నాగరాజు , స్వర్ణలత ,మంజుల ,అనురాధ ,రజని ,రాధిక , రాధిక ఆంజనేయులు లు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు క్రిందపడి బాలుడు మృతి



ఇటిక్యాల: స్కూల్ బస్సు కింద పడి ఓ విద్యార్థి మృతి చెందాడు. ఈ హృదయ విదారక ఘటన సంఘటన మంగళవారం. ఇటిక్యాల మండలం శనగపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇటిక్యాల మండలం శనగపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేష్ కూతురు తనుష్క, కుమారుడు రేవంత్ (5) ఇద్దరు శాంతినగర్ లో ఓ ప్రవేటు స్కూల్ లో చదువుతున్నారు. మూడు రోజుల నుంచి రేవంత్ కు జ్వరం రాగ స్కూల్ కు వెళ్లలేదు. అదే స్కూల్ లో చదువుతున్న తనుష్క పాఠశాల ముగిసిన అనంతరం అదే స్కూల్ బస్సులో శనగపల్లికి గ్రామానికి చేరుకుంది. రోజు మాదిరిగానే బస్సు గ్రామానికి రాగానే తన అక్క వస్తుందని భావించిన రేవంత్ అవ్వ మాణిక్యమ్మ తో పాటు కలిసి బయటకు వచ్చాడు. ఆ క్రమంలోనే బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా బస్సు నడపడం తో రేవంత్ వచ్చిన విషయాన్ని గమనించకపోవడంతో బస్సు దూసుకెళ్లింది. రేవంత్ కు తీవ్రగాయాలు కావడంతో పరిస్థితి విషమించి హుటాహుటిన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కానీ రేవంత్ ప్రాణాలను కాపాడుకోలేకపోయారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాం

**1104 యూనియన్ ప్రధాన కార్యదర్శి సాయిబాబ**

**విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం రీజినల్ నూతన కార్యవర్గం**

**రాజేంద్రనగర్ సర్కిల్ విద్యుత్ 1104 యూనియన్ అధ్యక్షులుగా బాబురావు**






రాజేంద్రనగర్, ఆగస్టు 19(నమస్తే ఉదయం) విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని 1104 యూనియన్ ప్రధాన కార్యదర్శి సాయిబాబా అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ 03వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా మాట్లాడుతూ... విద్యుత్ ఉద్యోగుల సమస్యలను యాజమాన్యం సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు వేమునూరి వెంకటేశ్వర్లు , రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రాజేందర్ , రాష్ట్ర ముఖ్య సలహాదరు జనార్దన్ రెడ్డి , డిస్కమ్ అధ్యక్షులు వేణు , డిస్కమ్ అదనపు కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ నూతన అధ్యక్షుడిగా జీవి బాబురావు , రీజినల్ కార్యదర్శులుగా ఏం లక్ష్మీ నారాయణ గౌడ్ , రీజినల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈ శ్రీనివాస్ , రీజినల్ అడిషనల్ కార్యదర్శి గా బాసూనాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కందుకూర్, రాజేంద్రనగర్, షాద్ నగర్, ఎం ఆర్ టి సర్కిల్ యూనిట్ నాయకులు , సభ్యులు అధిక సంఖ్యలో సమాచార కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.





మూసి గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల.

## మూసి రిజర్వాయర్‌కు భారీగా కొనసాగుతున్న వరద ప్రహారం

**8 గేట్లను ఎత్తి దిగకు వదులుతున్న అధికారులు**

నకిరేకల్,ఆగస్టు19(నమస్తే ఉదయం): నల్గొండ జిల్లాలోని మూసి ప్రాజెక్టు భారీ వరద వచ్చి చేరుతుంది. గత వారం రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల మూలంగా రిజర్వాయర్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరడం తో ఎనిమిది క్రస్ట్ గేట్లను రెండు అడుగుల మేర పైకి ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. రాత్రి సమయంలో ఎక్కువ గేట్లను ఓపెన్ చేస్తూ పగలు సమయంలో కొన్ని మూసి వేస్తున్నారు. మొత్తం ఇన్ ఫ్లో 13294 క్యూసెక్కులు మొత్తం అవుట్ ఫ్లో 10337 క్యూసెక్కులు, ప్రస్తుత నీటిమట్టం 643 అడుగులు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు, ప్రస్తుత నీటి సామర్థ్యం 3.94 టీఎంసీలు పూర్తిస్థాయి నీటినిలువ సామర్థ్యం 4.46 టీఎంసీలు. రానున్న మరో రెండు రోజులు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

## ఎరువులు దుకాణాన్ని తనిఖీ చేసిన ఎడిఏ

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19(నమస్తే ఉదయం): మల్దకల్ మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని మంగళవారం గద్వాల వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సంగీత లక్ష్మి ఆకస్మికంగా చేశారు.ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎరువుల కొరత ఉన్నందున రైతులకు సరిపడే ఎరువులు అందుబాటులో ఉంచి ఎంఆర్పి రేటు కంటే ఎక్కువగా అమ్మకూడదని ప్రతి రైతుకు బిల్లులను అందజేయాలన్నారు. ఎరువుల కొరత సృష్టించడంతో గ్రామాల్లోని వ్యవసాయ రైతులు వారు సరిపడే ఎరువులను అందజేయాలని ఆమె డీలర్లకు ఆదేశించారు.మండల కేంద్రంలోని పలు దుకాణాలను ఆమె సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.



# ఇవి రోడ్లా-చెరువులా....

**అధ్వానంగా మారిన జోగులాంబ గద్వాల జిల్లా రోడ్లు..**

**ఇప్పటివరకు కొత్త రోడ్లు కానీ, మరమ్మతులు చేయని పరిస్థితి...**

**నరకయాతన అనుభవిస్తున్న గద్వాల జిల్లా ప్రజలు..**

**గతంలో డీకే అరుణమ్మ వేసిన రోడ్లే తప్ప ,ఇప్పటివరకు వేసిన రోడ్లు కు మరమ్మతులు చేసిన పాపాన పోలేదు..**

**వరి నాట్లు వేసి నిరసన తెలిపిన బిజెపి నాయకులు..**

**గద్వాల ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ లో ఉన్న కాంగ్రెస్ లో ఉన్న ఇంతేనా...**





గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19(నమస్తే ఉదయం): గద్వాల పట్టణం లో రోడ్లకు గ్రహణం పట్టింది ..గత పదేళ్లు దాటినా ఒక్క రోడ్డు కూడా వేయలేని దుస్థితి ఏంటి అంటూ అంబేద్కర్ చౌక్ దగ్గర నాట్లు వేసి నిరసన ఆర్ అండ్ బి ఎస్ ఈ కి వినతి అందజేసిన చేసిన పట్టణ అధ్యక్షురాలు రజక జయ బిజెపి నాయకులు..ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ మాట్లాడుతూ..పట్టణంలో ప్రధాన కూడళ్లలో వర్షపు నీరు నిలచి చెరువులు తలపిస్తున్నాయి వాహన దారులు,పాదాచారులు ఇబ్బంది పడుతున్న కూడా అధికార పార్టీ ఎమ్మెల్యే గాని, అధికారులు కాని, స్పందించకపోగా వాటికి తాత్కాలిక మరమ్మత్తులు కూడా చెయ్యలేక పోవడం దారుణం అంటూ పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ విమర్శించారు. 2004 నుంచి 2014 వరకు డి కె అరుణమ్మ వేసిన రోడ్లు చేసిన అభివృద్ధి తప్పా ఇంకోటి కనిపించడం లేదని అధికారపార్టీ పై దుయ్యబట్టారు.

గతంలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి ఇప్పుడు ఎమ్మెల్యే గా గెలిచి ఏ పార్టీ లో వుంటున్నారో కూడా తెలియని నియోజకవర్గ ఎమ్మెల్యే ఒక్కరైతే.. ఇంకొరొమో బి ఆర్ ఎస్ నుంచి వచ్చి కాంగ్రెస్ టిక్కెట్ తీసుకొని మెజారిటీ ఓట్లు సాధించి ప్రజల ఓట్లు కావాలి ప్రజా సంక్షేమం మాకు అవసరం లేదు అంటూ ఆధిపత్యం కోసం ఈ ప్రాంత అభివృద్ధి మాకు అవసరం లేదన్నట్టు ఉన్న వ్యక్తులతో గద్వాల ను గద్వాల అభివృద్ధి ని వొంద ఫీట్ల గుంతలో నిర్వీర్యం చేస్తున్న ఈ వ్యక్తులను గద్వాల ప్రజలు క్షమించరని హెచ్చరించారు.ఇక్కడున్న రోడ్ల దుస్థితిపై అధికార పార్టీ నాయకులం అని తిరుగుతున్న ఒక్క నాయకుడు కూడా ప్రభుత్వం కు ఇక్కడున్న సమస్యలపై నివేదిక ఇవ్వకపోవడం చూస్తుంటే మాకు అధికారం తప్పా ప్రజా సంక్షేమం అవసరం లేదన్నట్టు మీ తీరు కనిపిస్తుంది అంటూ పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ విమర్శించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, హర్ ఘర్ తీరంగా కన్వీనర్లు శ్యామ్ రావ్, పాండు, రాష్ట్ర బిజెవైఎం జాయింట్ కన్వీనర్ గాంజ సాయి కుమార్, జిల్లా ఓబీ సి మోర్చా ఉపాధ్యక్షుడు డబ్లిటి నరసింహ ,పట్టణ ఉపాధ్యక్షుడు తెలుగు రమేష్, మోహన్ రెడ్డి,కృష్ణవేణి, శంకర్ ,అసిఫ్,గంజిపేట తిమ్మన్న, పవన్, వాసు నాయుడు, గంజి అంజి ,ముల్కల పల్లి నరసింహులు, మొదలగు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యాన ప్రాసెసింగ్, మార్కెటింగ్ సౌకర్యాల బలోపేతానికి చర్యలు

**తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**







సిద్దిపేట (ములుగు), ఆగస్టు19 (ప్ర): తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిద్దిపేట జిల్లా ములుగులో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డితో కలిసి 19 ఆగస్టు 2025న శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో సెంట్రల్ డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఐ.ఎ.ఎస్., వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ ఎం. రఘునందన్ రావు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ బోర్డు సభ్యురాలు భవానీ రెడ్డి, వర్సిటీ ఉపకులపతి డాక్టర్ డి. రాజి రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి ఈ సందర్భంగా విద్యార్థులు, శాస్త్రవేత్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.

ఉద్యాన పంటలకు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి అపారమైన సామర్థ్యం ఉందని అన్నారు. ఉద్యాన ఉత్పత్తులలో స్వయం సమృద్ధిని సాధించడానికి విశ్వవిద్యాలయం అధునాతన పరిశోధనలపై దృష్టి పెట్టాలని, తద్వారా ఇతర రాష్ట్రాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆయన చెప్పారు. రైతులకు ప్రయోజనం చేకూర్చడానికి, ఉద్యాన ఆధారిత వ్యాపారాత్మక ధోరణి పెంపొందించడానికి ఉద్యాన ప్రాసెసింగ్, మార్కెటింగ్ సౌకర్యాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. రైతుల పొలాలను క్రమం తప్పకుండా సందర్శించడం, నైపుణ్యాల పెంపొందింపుపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు తరగతి గదుల నాలుగు గోడలకే పరిమితం కాకూడదని, బలమైన విషయ పరిజ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉద్యాన సాంకేతిక పద్ధతుల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఉద్యాన గ్రాడ్యుయేట్ల కు విభిన్న పరిశ్రమలలో విస్తృత కెరీర్ అవకాశాలు ఉన్నాయని మంత్రి నొక్కి చెప్పారు.

వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి అతిథులను స్వాగతించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఐ.ఎ.ఎస్. మాట్లాడుతూ, విద్యార్థుల పరిశోధనా పనులను రైతుల రంగాలలో ఆచరణాత్మకంగా అమలు చేయాలని, రైతులను ఒప్పించి వారికి ప్రయోజనం చేకూర్చాలని నొక్కి చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ (ఎపిసి) ఎం. రఘునందన్ రావు మాట్లాడుతూ విభిన్న నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ప్రాముఖ్యతను హైలైట్ హైలెట్ చేయడంతో పాటు, అనేక ప్రైవేట్ వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఇప్పుడు ఉద్యాన రంగంపై దృష్టి సారించినందున విద్యార్థులు విస్తృత అవకాశాలను అన్వేషించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ క్షేత్రస్థాయి అనుభవాన్ని పొందాలని, రైతులతో చురుకుగా సంభాషించాలని, సాంకేతిక మార్గదర్శకత్వం అందించాలని, అదే సమయంలో రైతుల నుండి ఆచరణాత్మక జ్ఞానాన్ని నేర్చుకోవాలని నొక్కి చెప్పారు. ఉద్యానవన రంగాన్ని బలోపేతం చేయడం భవిష్యత్తుకు చాలా ముఖ్యమైనదని, ఎందుకంటే ఇది రాష్ట్ర, జాతీయ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి అత్యంత ముఖ్యమైన మార్గాలలో ఒకటి అని ఆయన నొక్కి చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ భగవాన్, డీన్ డాక్టర్ చీనా, ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి లో సుహాసిని పూజ కుంకుమార్చనలకు జనగామ ఆర్య వైశ్య మహిళ మహాసభ సభ్యులు


**సుహాసిని పూజ కుంకుమార్చనలు జనగామ ఆర్యవైశ్య మహాసభ మహిళలు**

జనగామ, ఆగష్టు 19 (నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శారద ఆధ్వర్యంలో జరుగుతున్న సుహాసిని పూజ కుంకుమార్చనలు తదితర కార్యక్రమాలు బోనగిరి దగ్గర స్వర్ణ గిరిలో మంగళవారం దాదాపు 300 మంది మహిళలతో జరుగుతున్న కార్యక్రమంలో, ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఆదేశానుసారం ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మద%శీ%శెట్టి వరూధిని ఆధ్వర్యంలో జిల్లా కు కేటాయించిన (15 మహిళలకు) మంగళవారం జనగామ జిల్లా నుండి పూజా కార్యక్రమానికి వెళ్లారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మద%శీ%శెట్టి వరూధిని ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి అనూజ, రీజన్ చైర్మన్ పడకంటి రవీందర్ రఘునాథపల్లి మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి సోమేశ్వర్, జఫర్గడ్ మండల అధ్యక్షుడు అంచురి యుగేందర్, దొడ్డ రమేష్ తదితరులు ఉన్నారు.



# జల శక్తి అభియాన్ కార్యక్రమాల ప్రగతిపైన ఢిల్లీ నుండి నేషనల్ వాటర్ మిషన్ మేనేజింగ్ డైరెక్టర్ అర్చన ఆయా వీడియో కాన్ఫరెన్స్



జనగామ, ఆగష్టు 19( నమస్తే ఉదయం): జల సంరక్షణ పై దృష్టి పెట్టడంతో వ్యవసాయం లో అధిక దిగుబడి సాధించడమే గాక వ్యవసయేతర ఉత్పత్తులపై పట్టు సాధించామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.

మంగళవారం కేంద్ర ప్రభుత్వం దేశంలోనే జల శక్తి అభియాన్ కార్యక్రమాలతో ప్రగతి సాధిస్తున్న రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాలలోని జిల్లా కలెక్టర్ లతో ఢిల్లీ నుండి నేషనల్ వాటర్ మిషన్ మేనేజింగ్ డైరెక్టర్ అర్చన ఆయా జిల్లాల్లో జలశక్తి అభియాన్ తో ప్రగతిలో దూసుకుపోతున్న అంశాలను కూలంకషంగా చర్చించింది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రం నుండి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని జిల్లాలో జలశక్తి క్రింద చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు.

జిల్లాలో భూగర్భ జలాలను పెంచేందుకు ఇంటింటికి ఇంకుడు గుంత నినాదంతో ఉద్యమం లా చేపట్టామని నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించగలిగామన్నారు. దాంతో 5 మీటర్ల భూగర్భ జలాలు పెరిగాయన్నారు.

జిల్లాలో వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత కల్పించగా వరి పంటలో అత్యధికంగా దిగుబడి వచ్చిందన్నారు. ఇదే స్ఫూర్తి తో వరికి ప్రత్యామ్నాయ పంటగా స్థిరాదాయం ఇస్తున్న పామాయిల్ సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 7వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటల సాగు చేపట్టి అనుకున్న లక్ష్యాలను కూడా సాధించ గలిగామన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ నీటితో రిజర్వాయర్ లు, చెరువులు మరమ్మతులు చేపట్టి నింపడం జరిగిందని, మత్స్యకారులు గత రెండు సంవత్సరాలుగా చేపల పెంపకంతో పాటు మార్కెటింగ్ చేపట్టి సుమారు 300 నుండి 350 కోట్ల రూపాయల వ్యాపారంతో సాధికారత దిశగా కొనసాగుతున్నట్లు వివరించారు.

అంతేగాక గ్రామాలలో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు నిర్వహణతో వనమహోత్సవం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకున్నామని తెలియజేసారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ... జనగామ చిన్న జిల్లా అయినా అన్ని రంగాలలో పురోగాభివృద్ధి సాధిస్తూ అభివృద్ధి పథంలో కొనసాగడంతో జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థి పై చదువులకు అండగా నిలిచినా ఝాన్సీ రెడ్డి

**విద్యార్థికి అండగా నిలిచిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**

**ఉన్నత చదువులు చదివి స్థిరపడిన అనంతరం ఇతరులకు సహాయ పడాలి**

**టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**



జనగామ, ఆగష్టు 19 (నమస్తే ఉదయం):విద్యార్థి చదువులకు అయ్యే ఖర్చులను భరించేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డిలు విద్యార్థి కుటుంబానికి భరోసా ఇచ్చారు. జిల్లా లోని పాలకుర్తి మండలం కొండాపురం పెద్ద తండా గ్రామానికి చెందిన భూక్య వంశీ ఉన్నత చదువుల కోసం ఢిల్లీ యూనివర్సిటీలో అడ్మిషన్ రావడంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకునే పరిస్థితి భారంగా మారింది. చదువులకు సహాయం అందించాలని విద్యార్థి కుటుంబం ఝాన్సీ రెడ్డిని కోరడంతో సహృదయంతో ఝాన్సీ రెడ్డి అంగీకరించారు. సోమవారం ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని వంశీ చదువులకు 50,000 అందిస్తానని ప్రకటించడంతో వంశీ కుటుంబ సభ్యులు ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత చదువుల కోసం పేదలకు చేయూతనిస్తామని తెలిపారు. ఉన్నత చదువులు చదివి స్థిరపడిన అనంతరం ఇతరులకు సహాయ పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్

**ఖరీఫ్, రబీ 2024-25 సీఎంఆర్ డెలివరీ,పై రైస్ మిల్లర్లతో రివ్యూ**



జనగామ, ఆగష్టు 19 (నమస్తే ఉదయం): ఖరీఫ్, రబీ 2024-25 సీఎంఆర్ డెలివరీ,రాబోవు ఖరీఫ్ 2025-26 సంసిద్ధత తదితర అంశాల పైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత జిల్లా అధికారులు, రైస్ మిల్లర్ల తో మంగళవారం రివ్యూ చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. లక్ష్యాలను అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలన్నారు. లేనిచో చర్యలు తప్పవన్నారు.ఖరీఫ్ (వానాకాలం) 2024-25 సీసన్ కు సంబంధించి 18,055 మెట్రిక్ టన్నులు ఇంకా డెలివరీ చేయాల్సి ఉందనీ.... అలాగే రబీ (యాసంగి) 2024-25 సీసన్ కు సంబంధించి 80,095 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందన్నారు.రైస్ మిల్లర్ యజమానులు.. సివిల్ సప్లై అధికారులు సమన్వయము గా పని చేసి టార్గెట్ పూర్తి చేయాలనీ ఆదేశించారు.అనంతరం రాబోవు ఖరీఫ్ 2025-26 సంసిద్ధత పై సమీక్షిస్తూ...

వరి ధాన్యం కొనుగుళ్ళ అంచనాలకు తగినట్లుగా అన్ని ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని, సరిపడా గొనె సంచులు, తేమ కొలిచే యంత్రాలు, తర్పలిన్లు, తదితరాలు డిమాండుకు తగినంతగా సమకూర్చుకోవాలని అధికారులను కోరారు. ధాన్యం అంచనాలకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి సిద్దంగా ఉండాలని ఆయన అధికారులను కోరారు.ఈ సమావేశం లో ఆర్డీవోలు, సివిల్ సప్లై అధికారులు, డిఆర్డిఓ, డీసీఓ, డిఎమ్ఓ, ఎస్డబ్ల్యూసి మేనేజర్, ఎఫ్ సిఐ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు కేబుల్ తొలగింపు: మెహదీపట్నం డి ఈ సుధీర్

**సిఎండి ముషారఫ్ ఆదేశాల మేరకు కేబుల్ తొలగించిన విద్యుత్ శాఖ అధికారులు**



విద్యుత్ స్తంభాలకు ఏర్పాటుచేసిన కేబుల్ ను తొలగిస్తున్న పనులను పరిశీలిస్తున్న డి ఈ సుధీర్

మెహదీపట్నం, ఆగస్టు 19(నమస్తే ఉదయం): విద్యుత్ సరఫరాకు అడ్డంకిగా ఉన్న కేబుల్ లను తొలగిస్తున్నామని మెహదీపట్నం డివిజన్ డివిజనల్ ఇంజనీర్ సుధీర్ తెలిపారు. మంగళవారం రెండు రోజుల క్రితం రామంతపూర్ లో కేబుల్ వల్ల జరిగిన విద్యుత్ ప్రమాదానికి గురై 5 గురు మృతి చెందటంతో సిఎండి ముషారఫ్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో కేబుల్ లను పరిశీలించి తొలగించే ప్రక్రియను ప్రారంభించారు. విద్యుత్ ప్రమాదాల వల్ల మరణించిన ఘటనలు తరచుగా చోటు చేసుకుంటున్న తరుణంలో యాజమాన్యం విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న కేబుల్ ను తొలగించాలని కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెహదీపట్నం డివిజన్ పరిధిలోని మాసబ్ ట్యాంక్ సెక్షన్ లో డి ఈ సుధీర్, ఏడిఈ బిక్కు నాయక్ లతో కలిసి క్షేత్రస్థాయిలో కేబుల్ వల్ల సరఫరాకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బిక్కు నాయక్, ఇన్చార్జి అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు బారులు



గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19(నమస్తే ఉదయం): గట్టు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వద్ద యూరియా కోసం రైతులు పెద్ద ఎత్తున బారులు తీరారు. తెల్లవారుజామున ఐదు గంటల నుంచి ప్రాథమిక సహకారం సంఘం కేంద్రానికి వచ్చి యూరియా కోసం నిరీక్షించారు. ఈ కేంద్రానికి 20.22 మెట్రిక్ టన్నుల(450 సంచులు) బస్తాల యూరియా వచ్చాయని తెలుసుకున్న రైతులు వాటిని పొందేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చారు. ఒక్కో రైతుకు రెండు నుంచి మూడు సంచులు మాత్రమే ఇస్తున్నారు. రైతులకు సరిపడే యూరి యా అందుబాటులో ఉన్నదని, ఎలాంటి అపోహలకు గురికావద్దని గట్టు మండల వ్యవసాయ అధికారి హన్మంతురెడ్డి పేర్కొన్నారు. 450 సంచులు ఉన్నాయని వాటిని రైతులకు అందించడానికి సిద్ధంగా ఉందని, ఇంకా 350 సంచుల యూరియా అందుబాటులో ఉందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733